# రోడ్డు ప్రమాదాల నివారణ యువశక్తితోనే సాధ్యం

- **గుంటూరు జిల్లా సీసీఎస్ డీఎస్పీ బీ.మోసెస్ పాల్**
- **రోడ్డు సేఫ్టీపై విజ్ఞాన్స్ యూనివర్సిటీలో అవేర్‌నెస్ ప్రోగ్రామ్**

రోడ్డు ప్రమాదాలను నివారించాలంటే యువశక్తిలో వచ్చే మార్పుతోనే సాధ్యమవుతుందని **గుంటూరు జిల్లా సీసీఎస్ డీఎస్పీ బీ.మోసెస్ పాల్** అన్నారు. చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో ఆదివారం విజ్ఞాన్స్ ట్రాన్స్‌పోర్ట్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో ''రోడ్ సేఫ్టీ'' అనే అంశంపై అవేర్‌నెస్ ప్రోగ్రామ్‌ను నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన **గుంటూరు జిల్లా సీసీఎస్ డీఎస్పీ బీ.మోసెస్ పాల్** మాట్లాడుతూ దేశంలో యువత ఎక్కువగా ఉన్నారని, అయితే రోడ్డు ప్రమాదాల బారిన పడి చనిపోయేవారిలో ఎక్కువ మంది యువతే ఉన్నారని పేర్కొన్నారు. యువత ప్రమాదాల బారిన పడి తల్లిదండ్రులకు గుండెకోత మిగల్చరాదన్నారు. ప్రాణం ఎంతో విలువైనదని, ఏ ఒక్కరూ కూడా రోడ్డు ప్రమాదాల్లో మరణించకూడదనే ఉద్దేశ్యంతో అన్ని రకాలుగా కృషి చేస్తున్నామన్నారు. ప్రతి ఒక్కరూ హెల్మెట్, సీట్ బెల్ట్ ధరించాలని పదేపదే అవగాహన కల్పిస్తున్నప్పటికీ యువత పెడచెవిన వేస్తున్నారన్నారు. వీటితో పాటు యువత వారి స్నేహితులు తీసుకువచ్చే వివిధ రకాల డిజైన్ల వాహనాలను చూసి కూడా ప్రభావితమవుతున్నారన్నారు.

కార్యక్రమానికి మరో ముఖ్య అతిథిగా హాజరైన తెనాలిలోని మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ టీ.రాఘవరావు మాట్లాడుతూ ప్రతి ఒక్క విద్యార్థి రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. డ్రైవర్లు మద్యం సేవించి వాహనాలు నడుపరాదని, రాష్ డ్రైవింగ్, సిగ్నల్ జంపింగ్ వంటి నేరాలను చేయకూడదన్నారు. వాహనం నడిపే ప్రతి ఒక్కరి దగ్గర డ్రైవింగ్ లైసెన్స్, రిజిస్ట్రేషన్ సర్టిఫికెట్, ఇన్సురెన్స్ సర్టిఫికెట్, పొల్యూషన్ సర్టిఫికెట్‌లు ఉంచుకుని హెల్మెట్ తప్పక ధరించాలన్నారు.

కార్యక్రమానికి మరో ముఖ్య అతిథిగా హాజరైన గుంటూరులోని ఏపీఎస్ఆర్టీసీ కన్సల్టెంట్ ఎం.డీ. హనీఫ్ మాట్లాడుతూ ప్రయాణీకులను సుఖంగా, భద్రంగా గమ్యం చేర్చాలన్నా, రోడ్డు ప్రమాదాలను నివారించాలన్నా డ్రైవర్ల అప్రమత్తతోనే సాధ్యమవుతుందని అన్నారు. అనంతరం రోడ్డు భద్రతా నియమ నిబంధనలను విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించి, విద్యార్థుల

కోసం ప్రత్యేకంగా రూపొందించిన ‘‘ ధూంధోౕ మొబైల్ అప్లికేషన్ ఫర్ పేరెంట్ అనే యాప్ గురించి వివరించారు. కార్యక్రమంలో విజ్ఞాన్స్ విద్యాసంస్థల వైస్ చైర్మన్ లావు శ్రీకృష్ణదేవరాయలు, తెనాలి మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ రాఘవరావు, గుంటూరులోని ఏపీఎస్ఆర్టీసీ కన్సల్టెంట్ ఎం.డీ. హనీఫ్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, విద్యార్థులు, వర్సిటీ బస్సు డ్రైవర్లు పాల్గొన్నారు.